
నవభూమి
జిల్లా అనుబంధం
24 ఫిబ్రవరి,2025 సోమవారం | పేజీలు:8
www.epaper.navabhoomi.in

హంద్రీనీవా లైనింగ్ మొదలుపెడితే

# ఉద్యమిస్తాం

- రైతులు అప్రమత్తమయ్యారు పార్టీలకతీతంగా ముందుకు వస్తున్నారు
- ఇదే విషయాన్ని గ్రామాల్లో తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నాం
- రానున్న రోజుల్లో పాదయాత్ర కూడా చేస్తాం
- ప్రజాస్వామ్య పద్ధతిలోనే లైనింగ్ పనులను అడ్డుకుంటాం
- వైసీపీ నేత,రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**అనంతపురం ఫిబ్రవరి 23 నవభూమి** రైతు బాగుంటేనే పదిమందికి అన్నం పుడుతుంది. అలాంటి రైతు బతుకుపై బండ వేయాలని చూస్తున్న ప్రభుత్వ వైఖరిని అడ్డుకుందామని వైసిపి నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లి, ఓబులంపల్లి గ్రామాల్లో పర్యటించి రైతుల తో మాట్లాడారు. హంద్రీనీవా కాలవ రాకముందు ఉన్న భూగర్భ జలాలు, కాలువ వచ్చిన తర్వాత పెరిగిన భూగర్భ జలాలు మీరే పరిశీలించి ఉంటారు. అప్పట్లో బోరు వేస్తే ఎన్ని అడుగుల్లో నీళ్లు పడేవో ఇప్పుడు ఎన్ని అడుగుల్లో నీళ్లు పడుతున్నాయో ఒక్కసారి గమనించండి. కాలువ లైనింగ్ చేస్తే మాత్రం మళ్లీ కాలువ రాకముందు ఏ విధంగా ఉండేదో అవే పరిస్థితులు దాపురిస్తాయి .కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వారు చెప్పిన సూపర్-6 పథకాలు అమలు చేయలేదు. రైతులకు సాయం చేయలేదు... అయినా మనకి బాధ లేదు. చివరికు రైతుల నోట్లో మట్టి కొట్టే కార్యక్రమానికి పూనుకుంటున్నారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అడ్డుకొని తీరాలి.హంద్రీనీవా కాలువకు అరడుగు మందంతో కాంక్రీట్ లైనింగ్ వేస్తే ఒక్క చుక్క నీరు కూడా భూములకి ఇంకే పరిస్థితి ఉండదు. అలాంటప్పుడు భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి బోర్లన్నీ ఎండిపోతాయి. కాలువ కింద ఉన్న భూములన్నీ బీళ్ళుగా మారే ప్రమాద పరిస్థితి వస్తుంది. చెన్నేకొత్తపల్లి మండలంలో 20 వేల ఎకరాల వరకు హంద్రీనీవా కాలవ కింద సాగు చేసుకుంటున్నారు. వీరందరికీ దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హక్కులు కల్పించారు. గత ప్రభుత్వంలో దేవరకొండ రిజర్వాయర్ కు అనుమతులు ఇచ్చారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హక్కులు కల్పించారు. అయితే నిర్మాణం చేపట్టలేకపోయాం. మనకు నష్టం కలిగే పనులు మాత్రం చేయలేదు.అదే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత లైనింగ్ పనులు చేయాలని నిర్ణయించారు. ఒక్కసారి లైనింగ్ పనులు చేయించినామో మన పని గోవిందా!. చిత్తూరు జిల్లాకు నీళ్లు తీసుకుపోయేందుకు చంద్రబాబు ఈ లైనింగ్ పనులు చేయిస్తున్నారు. ఈ పనులు జరిగితే జిల్లాలోని ఎమ్మెల్యేలకు 100 కోట్ల వరకు కమిషన్ వస్తుంది%ా%వాస్తవానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఈ సమస్య వచ్చింది. అనంతపురం నుంచి చిత్తూరు జిల్లాకు నీళ్లు తీసుకుపోయే విషయంపై సుదీర్ఘంగా చర్చించి చివరకు కడప జిల్లా గండికోట నుంచి చిత్తూరు జిల్లాకు నీళ్లు తీసుకుపోయేందుకు 3000 కోట్లతో ఒక కొత్త పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ స్కీం పనులు దాదాపు 75% పూర్తయ్యాయి. తక్కిన పనులు పూర్తయితే మనకంటే కూడా చిత్తూరు జిల్లాకు ఎక్కువ నీళ్లు తీసుకుపోయే వీలుంటుంది. కానీ జగన్ తీసుకొచ్చిన స్కీమును నేను పూర్తి చేస్తే అది జగన్మోహన్ రెడ్డికే పేరు వస్తుందని ఆలోచనతో చంద్రబాబు మన జిల్లా రైతుల నోట్లో మట్టి కొడుతూ కాలువలో లైనింగ్ వేయించి నీళ్లు తీసుకుపోవాలని చూస్తున్నారు.రైతులు అప్రమత్తమయ్యారు. పార్టీలకతీతంగా ముందుకు వస్తున్నారు. ఇది రైతులందరి సమస్య అనేది అర్థమైంది. ఇదే విషయాన్ని గ్రామాల్లో తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నాం. రానున్న రోజుల్లో పాదయాత్ర కూడా చేస్తాం. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి పనుల అడ్డుకునేందుకు ప్రయత్నిస్తాం. ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఉద్యమాలు చేసి కాలువ లైనింగ్ పనులను అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అంతర్జాతీయ స్కేటర్ క్రీడాకారిని జస్సి రాజ్‌ను అభినందించిన ఏలూరు ఎంపీ మహేష్

- చిన్న వయసులోనే జెసిరాజ్ ఉన్నత స్థానాల్లోకి వెళ్ళింది అభినందనలు






**దెందులూరు ఫిబ్రవరి 23** ఏలూరు జిల్లా దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామానికి చెందిన అంతర్జాతీయ స్కేటర్ జేసీ రాజ్ మాత్రపు ఏలూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ పుట్ట మహేష్ కుమార్‌ని ఆయన అతిథి గృహంలో కలిశారు. ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డును అందుకోవడంలో విశేషమైన విజయాన్ని సాధించిన జేసీ రాజ్ ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ అభినందించి, భవిష్యత్తులో మరెన్నో పతకాలు సాధించాలని ఆశీర్వదించారు.ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గంలోని దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామం నుంచి ఇంతటి అపూర్వ విజయం సాధించడం పట్ల హర్షం, గర్వం వ్యక్తం చేశారు. జేసీ రాజ్ వెంట ఆమె తల్లిదండ్రులు మాత్రపు సురేష్, రాధ దంపతులను ఎంపీ అభినందించారు మంచి ప్రోత్సాహం అందిస్తూ ముందుకు తీసుకెళుతున్న వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు ఎంపీ అన్నారు. అదనంగా, ఆమె కోచ్, సింహాద్రి, జెస్సీ ప్రయాణంలో అతని అంకితభావం మరియు మార్గదర్శకత్వం కోసం ప్రశంసలు అందుకున్నారు. జెస్సీ రాజ్ కు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీ మహేష్ కుమార్ యాదవ్ తెలిపారు



## కుప్పంకు నీరు తీసుకెళ్లేందుకు లైనింగ్ పనులు చేస్తారా

2



## అన్నదాత సుఖీభవ లేనట్లేనా..!

2

## బలివే శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు







**దెందులూరు (బలివే) ఫిబ్రవరి 23** ముసునూరు మండలంలోని బలివే గ్రామంలో స్వయంభుగా వెలసిన బలివే శ్రీరామ లింగేశ్వర స్వామి ఉత్సవాలను ఈ నెల 25వ తేదీ నుంచి 27 వరకు జరగనున్న బలే రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాల ఘనంగా నిర్వహించాలని ఉత్సవ మరియు ఆలయ కమిటీ నిర్ణయించింది. ఇప్పటికే దెందులూరు శాసనసభ్యులు టిడిపి రాష్ట్ర ఫైర్ బ్రాండ్ చింతమనేని ప్రభాకర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఏలూరు జిల్లా ఎస్పీ ఎస్పి ప్రతాప్‌శివకిషోర్, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్ ఏర్పాట్లను పరిశీలించారు. మండలంలోని బలివే గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అధికారులతో వారు మాట్లాడుతూ 26వ తేదీన కళ్యాణోత్సవం సందర్భంగా సుమారు రెండు లక్షలకు పైగా యాత్రికులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తమ్మిలేరు వద్ద, స్నానాల ఘాట్ల వద్ద, రహదారుల వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా సకల సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి పామర్తి సీతారామయ్య, తహశీల్దార్ కె.రాజకుమార్, ఎంపిడిఓ జి.రాణి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా భారీ రంగులరాట్నం ఆకర్షణంగా ఉండే విధంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా దేవాదాయ శాఖ మరియు ఆలయ కమిటీ సభ్యులు అన్ని చర్యలు తీసుకున్నారు

### 26వ తేదీ - మార్చి 2వ తేదీ వరకు చల్ల చింతలపూడి

# శ్రీ మేధా దక్షిణామూర్తి ఉత్సవాలు

- ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలు
- చిన్న కాశీగా పేరుపొందిన చల్ల చింతలపూడి శివాలయం వద్ద శివరాత్రి ఉత్సవాలు

**దెందులూరు ఫిబ్రవరి 23 నవభూమి** జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన దెందులూరు మండలంలోని అత్యంత పురాతనమైన దక్షిణ చిన్న కాశీగా పేరుపొందిన దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని వెలసిన శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలను ఈనెల 26వ తేదీ నుండి వచ్చేనెల ఫిబ్రవరి 2వ తేదీ వరకు అంగరంగ వైభవంగా సంప్రదాయబద్ధంగా కన్నుల పండుగ నిర్వహిస్తున్నామని చల్ల చింతలపూడి శివాలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. 26వ తేదీన తెల్లవారుజామున పంచామృతాలతో శివునికి అభిషేకం చేసి ఏకాదశి సందర్భంగా రుద్రాభిషేకాలు రుద్ర హోమాలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభిస్తామని ఆరోజు ఆదివారం విజయ భారతి నాట్యమండలి వారిచే అల్లూరి సీతారామరాజు నాటక ప్రదర్శన ఉంటుందన్నారు .అనంతరం 27వ తేదీన స్వర్ణ సుధా ఆర్కెస్ట్రా భీమవరం వారిచే సినీ మ్యూజికల్ నైట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 28వ తేదీన సూర్య ఆర్గనైజర్ ఆధ్వర్యంలో డ్యాన్స్ బేబీ డ్యాన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు . మార్చి 1 వ తేదీన తణుకు సూర్య బాయ్స్ వారిచే డాన్స్ ఈవెంట్ నిర్వహిస్తున్నామని మార్చి 2వ తేదీన ఏలూరు వారిచే సుప్రీమ్ ఆర్కెస్ట్రా సినీ మ్యూజికల్ నైట్ నిర్వహిస్తూ అదే రోజు స్వామి వారి ఆలయ సమీపంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చల్ల చింతలపూడి శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఆలయ కమిటీ సభ్యులు





తెలిపారు. ఈ ఉత్సవాలకు అందరి సహాయ సహకారాలు అవసరమని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ప్రారంభిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వేలాదిమంది శ్రీ మేధా దక్షిణామూర్తిని దర్శించుకోనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని చల్ల చింతలపూడి శివాలయ కమిటీ సభ్యులు తెలిపారు

# మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం ఎఫెక్ట్

- విద్యుత్ సమస్య ఉందంటూ ఎమ్మెల్యే దగ్గుపాటికి తెలిపిన టిడిపి నాయకులు, స్థానికులు
- లైన్లు మార్చాలంటూ విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు
- రుద్రంపేట పంచాయతీలో మారిన విద్యుత్ లైన్లు
- రెండు రోజులుగా చురుగ్గా సాగుతున్న పనులు

**అనంతపురం ఫిబ్రవరి 23 నవభూమి** మీ ఇంటికి–మీ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు వేగంగా పరిష్కారం కనిపిస్తోంది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మీ ఇంటికి–మీ ఎమ్మెల్యే పేరుతో ప్రజల్లోకి వెళు న్నారు. అక్కడ ఆయన దృష్టికి వచ్చిన సమస్యల్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా రుద్రంపేట పంచాయతీలో ఆయన మీ ఇంటికి –మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీల్లో గత కొన్నేళ్లుగా నెలకొన్న విద్యుత్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తరచూ ఇక్కడ విద్యుత్ సమస్య వస్తోందని, లో ఓల్టేజ్ ఉందన్నారు. ఆది లక్ష్మి విల్లాస్ ప్రాంతంలో విద్యుత్ లైనింగ్ లేదని చెప్పారు. దీంతో వెంటనే విద్యుత్ శాఖ అధికారులను పిలిచి ఎందుకు ఇలాంటి సమస్య ఉందని ఆరా తీశారు. ఇక్కడ 100కెవి కెపాసిటీ ట్రాన్స్ఫార్మర్స్ ఉన్నాయని వీటిని పెంచాల్సి ఉంటుందని చెప్పారు. వెంటనే ఆయన విద్యుత్ శాఖ ఎస్ఈతో ఫోన్ లో మాట్లాడారు. కాలనీలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే లైన్లు మార్చాలని చెప్పారు. ఎమ్మెల్యే ఆదేశాలతో విద్యుత్ శాఖ సిబ్బంది రెండు రోజుల నుంచి ఇక్కడ లైనింగ్ పనులు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న 100కెవి కెపాసిటీ ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో 160కె.వి కెపాసిటీ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్ సౌకర్యం లేని కాలనీ కొత్త లైనింగ్ లాగారు. అంతే కాకుండా పంచాయితీకి పాత ట్రాన్స్ ఫార్మర్ల స్థానంలో నూతనంగా 12 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేశారు. అలాగే వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు. ఎమ్మెల్యే తమ కాలనీకి వచ్చిన సమయంలో సమస్యను చెప్పామని అయితే ఇంత వేగంగా స్పందిస్తారని అనుకోలేదని స్థానికులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మాటల మనిషి కాదని చేతల మనిషి అని అన్నారు. స్థానిక టీడీపీ నాయకులు మాట్లాడుతూ మీ ఇంటికి –మీ ఎమ్మెల్యే ద్వారా సమస్యలు ఏ విధంగా పరిష్కారం అవుతున్నాయో చెప్పేందుకు ఈ సంఘటనే ఉదారణ అని అన్నారు.



# పుట్టపర్తి నియోజకవర్గంలో మాజీ మంత్రి పల్లె సుడిగాలి పర్యటన

- పలువివాహాలు,శుభకార్యాలకు హాజరైన పల్లె రఘునాథ్ రెడ్డి

**అనంతపురం ఫిబ్రవరి 23 నవభూమి** మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గం లో ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. కొత్తచెరువు మండలంలోని బైరాపురం క్రాస్ సాయి నగర్ లో టీడీపీ కుటుంబానికి చెందిన వివాహ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమానికి విచ్చేసిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు. అక్కడినుంచి కొత్తచెరువు మండల కేంద్రంలోని సత్య సాయి బాబా భజన మందిరంలో ఎర్రబల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కేశప్ప సోదరుడి కుమారుడి వివాహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి చాకల సూర్యనారాయణ ,శ్రీ లక్ష్మి దంపతుల నూతన గృహప్రవేశానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. నూతన గృహంలో మాజీ మంత్రికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. అక్కడికి విచ్చేసిన ప్రజలను మాజీ మంత్రి ఆప్యాయంగా పలకరించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.



# కొల్లేరులో ప్రజలందరినీ చల్లగా చూడు తల్లి పెద్దింట్లమ్మని కోరుకున్న టిడిపి నాయకురాలు ముంగర ఉమాదేవి



దెందులూరు (పైడి చింతపాడు) ఫిబ్రవరి 23 అతివృష్టి అనావృష్టి ప్రకృతి విపత్తులు రాకుండా సేవా గుణం మంచితనం తప్ప పగవారికి సైతం హాని చేయని మోసం చేయడం తెలియని కొల్లేరు ప్రజలందరినీ అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా చూడు తల్లి అని కొల్లేరు గ్రామ దేవత చల్లని తల్లిగా పేరుపొందిన పెద్దింట్లమ్మ తల్లిని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మహిళా నాయకురాలు పైడిచింతపాడు గ్రామానికి చెందిన ప్రముఖులు ముంగర ఉమాదేవి కోరుకున్నారు. కొల్లేటికోటలో పెద్దింట్లమ్మ ఉత్సవాలు జరగనున్న సందర్భంగా అమ్మవారిని ఆదివారం టిడిపి మహిళా నాయకురాలు ముంగర ఉమాదేవి అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొల్లేరు గ్రామాల్లోని ప్రజలందరూ కుల మత వర్గ పార్టీలకు అతీతంగా అందరూ సంతోషంగా తమ కుటుంబ సభ్యులతో గడపాలని అందరి అభివృద్ధి సంక్షేమం అన్ని రకాల ప్రభుత్వ పథకాలు అందరికి అందేలా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చల్లగా చూసే ఆ పెద్దింట్లమ్మ దీవెనలు అందరిపై ఉండాలని ముంగర ఉమాదేవి కోరుకున్నారు

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్‌కు మద్దతుగా టిడిపి నాయకులు ప్రచారం

## పోతులూరు ఉండ్రాజవరం గ్రామాల్లో పేరాబత్తుల రాజశేఖర్ మద్దతుగా ప్రచారం

**దెందులూరు ఫిబ్రవరి 23** తెలుగుదేశం కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు విద్యావంతులు తమ తొలి ప్రాధాన్యత ఓటును వేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలిపించాలని తెలుగుదేశం పార్టీ యువ నేత ఉండ్రాజవరం గ్రామ బూత్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్ విద్యావంతులను కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ నియోజకవర్గ మండల స్థాయి నాయకుల ఆదేశాలతో బాయి రాంప్రసాద్ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు తొలి ప్రాధాన్యత ఓటును వేయాలని అభ్యర్థించారు. ఆయన వెంట తెలుగు యువత అధ్యక్షులు యర్నేటి పండు కొండ రాజవరం తెలుగు యువత నాయకులు ఉన్నారు





## కుప్పంకు నీరు తీసుకెళ్లేందుకు

# లైనింగ్ పనులు చేస్తారా

- అనంతపురం, సత్య సాయి జిల్లా రైతులను మోసం చేస్తారా
- జెసిబిలు, ప్రోక్లైన్లు తీసుకొచ్చారు లైనింగ్ పనులు మొదలు పెట్టడానికే కదా
- రాజశేఖర్ రెడ్డి,జగన్మోహన్ రెడ్డి హయాంలో మడకశిరకు కూడా నీరిచ్చాం
- వైసిపి మహిళ నేతలు మాజీ మంత్రి ఉషా శ్రీ చరణ్, కురుబ దీపిక



**అనంతపురం ఫిబ్రవరి 23 నవభూమి** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పం కు నీరు తీసుకెళ్లేందుకు హంద్రీనీవా రెండవ దశ లైనింగ్ పనులు మొదలు పెట్టారని అనంతపురం జిల్లా రైతాంగాన్ని మోసం చేయడానికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుంది. అనంతపురం ఉమ్మడి జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలను, ఇద్దరు ఎంపీలను గెలిపిస్తే అనంతపురం ఉమ్మడి జిల్లా లో చెరువులకు నీరు అందించకుండా డైరెక్ట్ గా కుప్పానికి నీరు తీసుకుపోవడం ఎంతవరకు సమంజసం అని అనంతపురం జిల్లాపై చంద్రబాబు నాయుడు కపట ప్రేమ చూపిస్తున్నారని, లైనింగ్ పనులు చేయడం వల్ల అనంతపురం జిల్లా రైతులు వలసలు వెళ్లే పరిస్థితి ఉందని మాజీ మంత్రి శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్, హిందూపురం నియోజవర్గ వైసిపి సమన్వయకర్త కురుబ దీపిక లు పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలో వైసిపి కార్యాలయంలో వైసిపి మహిళా నేతలు ఉషా శ్రీ చరణ్, కురుబ దీపిక లు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ లైనింగ్ పనులు చేయడం వల్ల అనంతపురం ఉమ్మడి జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.శ్రీ సత్య సాయి జిల్లాలో రాప్తాడు, పెనుకొండ, హిందూపురం, మడకశిర ప్రాంతాలలో లైనింగ్ పనులు చేస్తే భూగర్భ జలాలు తగ్గుముఖం పడతాయని దీంతో రైతులు బెంగళూరు, చెన్నై, తదితర ప్రాంతాలకు వలస వెళ్లి పరిస్థితి ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల్లో అనంతపురం ఉమ్మడి జిల్లాలో ప్రతి చెరువుకు నీరు అందించడం జరిగిందన్నారు. మడకశిర ప్రాంతంలోని చెరువులను కూడా నింపడం జరిగిందన్నారు. మంత్రి సవితమ్మ పెనుకొండ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఏ చెరువుకు నీరు అందించిన పాపాన పోలేదన్నారు. రొద్దం మండలంలో తురకలా పట్నంలో ఇప్పటివరకు చెరువు నిండ లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు రెండు సంవత్సరాలు కరోనా వచ్చినప్పటికీ ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా అనంతపురం ఉమ్మడి జిల్లాలో ప్రతి చెరువుకు హంద్రీనీవా ద్వారా నీరు ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. నాగార్జునసాగర్ లో పుష్కలంగా నీరు ఉందని అయినప్పటికీ కూటమి ప్రభుత్వం చెరువులకు ఇంతవరకు ఎందుకు నీరు అందించలేదని ప్రశ్నించారు. హిందూపురం నియోజవర్గ వైసీపీ సమన్వయకర్త కురుబ దీపిక మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖర్ రెడ్డి హయాంలో హిందూపురం ప్రాంతంలోని పలు చెరువులకు నీరు అందించడం జరిగిందన్నారు. హిందూపురం ప్రాంతవాసులు తాగునీరు, సాగునీరు తో రైతులు ప్రజలు ఇబ్బంది పడుతున్న తరుణంలో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి హిందూపురం పట్టణానికి శ్రీరామ రెడ్డి తాగునీటి పథకం ద్వారా హిందూపురం పట్టణ ప్రజలకు తాగునీరు అందించడం జరిగింది అన్నారు. కూటమి ప్రభుత్వ నాయకులు గత ఆరు సంవత్సరాల నుంచి చెరువులకు నీరు ఇవ్వలేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో హంద్రీనీవా ద్వారా ప్రతి చెరువుకు నీరు అందించడం జరిగిందన్నారు. లైనింగు పనులు మొదలు పెట్టడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కాలువల వద్ద ప్రోక్లైన్లు, జెసిబి లు తీసుకురావడం జరిగింది అన్నారు. పూజా కార్యక్రమాలు కూడా మొదలుపెట్టడం జరిగిందన్నారు. రైతుల పక్షాన పోరాటం చేయడానికి ప్రతిపక్ష పార్టీల నాయకులతోనూ, ప్రజా సంఘాల నాయకులతోనూ చర్చించి ఆందోళనలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రైతుల కోసం నిరంతరం వైసిపి పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ లేనట్లేనా..!

- ప్రతి రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సాయం ఇస్తాము అని కూటమి ప్రభుత్వం హామీ
- మార్గదర్శకాలు కూడా రూపందించని చంద్రబాబు సర్కార్
- నేడు పిఎం కిసాన్ నిధులు విడుల



**కాశినాయన ఫిబ్రవరి 23 (నవభూమి)** 2024సంవత్సరం లో ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి ఒక రైతుకు పెట్టుబడి సాయం రూ 20 వేలు అందిస్తామని హామీ ఇచ్చి హామీని చంద్ర బాబు సర్కార్ అటకెక్కించేశారు. అధికార పగ్గాలు చేపట్టాక తరువాత మాట మార్చేశారు. పిఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సాయంతో కలిపి పెట్టుబడి సాయం అందిస్తాము చెప్పారు. పిఎం కిసాన్ కింద ఇప్పటికే కేంద్ర ప్రభుత్వము రెండు విడతలుగా సాయం అందజేసింది. చంద్ర బాబు సర్కార్ పైసా ఇవ్వలేదు. కేంద్రం మూడవ విడత పిఎం కిసాన్ సాయం నేడు విడుదల చేయనుంది . అయినా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ సాయం అందించే దిశగా ఒక అడుగు కూడా వేయలేదు. మిగిలిన పథకాల మాదిరిగానే ఈ పథకాన్ని కూడా ఈ ఏడాది పూర్తిగా ఎగ్గొడితే మేలన్న ఆలోచనలో ప్రభుత్వము ఉన్నట్లు తాజా పరిణామాలు చెబుతున్నాయి. 2014 సంవత్సరంలో అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయకుండా రైతులు సహా అన్ని వర్గాల ప్రజలను నిలువునా వంచించినా చంద్ర బాబు ఇప్పుడు ఇదే పనిలో ఉన్నారు. అప్పట్లో రైతు రుణాలు , మాఫీ చేస్తామంటూ ఓట్లు వేయించుకొని నిలువునా ముంచారని ఇప్పుడు అదే బాటలో నడుస్తున్నారని ప్రజలు రైతులు వాపతున్నారు

## బచ్చు మోహిని సంతాప సభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి పలువురు ప్రముఖులు



**దెందులూరు ఫిబ్రవరి 23** ఏలూరు జిల్లా ప్రముఖ సీనియర్ పాత్రికేయులు బచ్చు పాండురంగ సత్య వరప్రసాద్ (బిపిఆర్) సతీమణి బచ్చు మోహిని సంతాప సభ ను ఏలూరు లోని గుబ్బల వారి వీధి అతిధి ఇంటర్నేషనల్ ఏసీ కాన్ఫరెన్స్ హాల్లో పలువురు ప్రముఖులు జర్నలిస్టుల సమక్షంలో బిపిఆర్ సతీమణి స్వర్గీయ బచ్చు మోహినీ దేవి సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి. సీనియర్ పాత్రికేయులు. ఆంధ్రజ్యోతి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆంధ్రజ్యోతి బ్యూరో ఇన్చార్జ్ జీవీఎస్ ఎన్ రాజు. ఆంధ్రజ్యోతి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎడిషన్ ఇంచార్జ రామకృష్ణ. ఏలూరు సీనియర్ జర్నలిస్టులు రఘు. ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ఈశ్వర్. ఆంధ్రజ్యోతి రిపోర్టర్లు శ్రీధర్. సాగర్. పేరం సాక్షి పత్రికలు కొత్తపల్లి వినోద్ కుమార్ తో పలువురు జర్నలిస్టులు మోహిని చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

## సజావుగా గ్రూప్-2 పరీక్షలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

### నగరంలోని ఆలమూరు రోడ్డులో ఉన్న పి.వి.కె.కె కళాశాలలో ఏపీపీఎస్సీ, గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**అనంతపురం, ఫిబ్రవరి 23 : నవభూమి** ఏపీపీఎస్సీ, గ్రూప్-2 పరీక్షలు సజావుగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.ఆదేశించారు. ఆదివారం అనంతపురం నగరంలోని ఆలమూరు రోడ్డులో ఉన్న పి.వి.కె.కె కళాశాలలో ఏపీపీఎస్సీ, గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-2 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు కల్పించాలన్నారు. అభ్యర్థులకు అవసరమైన తాగునీరు అందించాలని, ఫ్రిస్కింగ్ జరగకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ ఉండాలన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫిషరీష్ డిడి శ్రీనివాసనాయక్, తహసీల్దార్ హరికుమార్, తదితరులు పాల్గొన్నారు.





### ఘనంగా ఏలూరు టౌన్ భవన నిర్మాణ కార్మికుల సంఘం టౌన్ అధ్యక్షులు

# కాకర్ల శ్రీను జన్మదిన వేడుకలు

**దెందులూరు ఫిబ్రవరి 23** అందరి మంచి కోరుకునే అందరివాడుగా పేరుపొందిన ఏలూరు జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు .ఏలూరు టౌన్ అధ్యక్షులు కాకర్ల శ్రీను జన్మదిన వేడుకలు పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఏలూరు జిల్లాలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి విషయమైన సేవలందిస్తూ న్నారు. వారితో పాటు సినిమా ఆర్టిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా కాకర్ల శ్రీను అనేక సేవా కార్యక్రమాలు చేసి మంచి పేరు పొందిన భవన నిర్మాణ కార్మికుల సంఘం ఏలూరు టౌన్ అధ్యక్షులు కాకర్ల శ్రీను జన్మదిన వేడుకలు పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి కాకర్ల శ్రీనుకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు భవన కార్మికులు సంఘం నాయకులు కార్మికులు పలువురు పాత్రికేయులు జర్నలిస్టులు రాజకీయ ప్రముఖులు కాకర్ల శ్రీనుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అందరివాడిగా పేరుపొందిన కాకర్ల శ్రీను మాట్లాడుతూ నేను ఈ స్థాయిలో ఉండటానికి కారణం నా ఏలూరు జిల్లాలోని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కార్మికులని వారు అభివృద్ధి సంక్షేమానికి తాను చిత్తశుద్ధితో అన్నివేళల అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణం కార్మికుల సంఘం అధ్యక్షులు కాకర్ల శ్రీనును పలువురు జర్నలిస్టు మిత్రులు ఘనంగా పూలదండ షాలు బొకేతో సత్కరించారు.




### రైతాంగానికి సాగు,తాగునీటి ఎద్దడి లేకుండా చూడండి

# నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

- కర్రనాచు, తూడు తొలగించి సాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎస్ఈ నాగార్జున రావుకు ఆదేశాలు
- కలెక్టర్ వెట్రి సెల్వీతో మాట్లాడిన మంత్రి నిమ్మల

**దెందులూరు(పాలకొల్లు ) ఫిబ్రవరి 23** దెందులూరు నియోజకవర్గం రైతాంగానికి మరియు ప్రజలకు సాగు మరియు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లా అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. దెందులూరు నియోజకవర్గానికి చెందిన రైతులు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాలకొల్లులోని ఆయన నివాసంలో పోతునూరు డిసి వెలమాటి రామచంద్ర ప్రసాద్ ఆద్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా గోదావరి కాలువ ఆయకట్టు కింద ఉన్న వేలాది ఎకరాల వరి పొలాలకు సాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి ఫోన్ చేసి రైతులకు ఎటువంటి నేటి ఎద్దడి లేకుండా చేయాలని సూచించారు. అనంతరం నేటిపారుదల శాఖ ఎస్ ఈ నాగార్జున రావు తో మాట్లాడి గోదావరి కాలువ నేటి విడుదల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోదావరి కాలవలో ఉన్న కర్రనాచు మరియు తూడును తొలగించేందుకు త్వరితగతను ఏర్పాట్లు చేయాలని రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్లపట్ల బాచి, కసుకుర్తి రామకృష్ణ, లుకలాపు సత్యనారాయణ , కొట్టే సుబ్బారావు, పోతునూరు నీటి సంఘం అధ్యక్షులు చలసాని రాంబాబు, జక్కుల జాన్ రాజు, ఆకుల నాగేశ్వరరావు, నాదెండ్ల రాజబాబు, గుత్తికొండ లీలా బాబు మరియు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.



### ఎస్‌బిటి స్పెషాలిటీ హాస్పిటల్‌ని

# ప్రారంభించిన అబ్దుల్ అజీజ్

**నెల్లూరు,ఫిబ్రవరి 23, (నవభూమి)::** నెల్లూరు నగరంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం ఎదురుగా నూతన ఎస్ బి టి స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్,నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్,మాజీ మేయర్ భాను శ్రీ,డిఎంహెచ్ ఓ సుజాత,పలువురు ప్రముఖ డాక్టర్లు పాల్గొని.. ఎస్ బి టి స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత,ఆర్థో వైద్య నిపుణులు డాక్టర్ షేక్ నవాజ్ షరీఫ్,బంధుమిత్రులతో కలిసి ఎస్ బి టి స్పెషాలిటీ హాస్పిటల్ ని అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్,నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం ఎదురుగా ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా అత్యాధునిక పరికరాలతో ఎస్ బి టి స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించడం అభినందనీయమన్నారు.ఎస్ బి టి స్పెషాలిటీ హాస్పిటల్ ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బిటిస్పెషాలిటీహాస్పిటల్ సిబ్బంది, పాల్గొన్నారు.





# జెకె కంప్యూటర్స్,డెల్ ఎక్స్ క్లూసివ్ స్టోర్‌ని ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి







**నెల్లూరు,ఫిబ్రవరి 23, (నవభూమి)::**నెల్లూరు నగరంలోని లీలా మహల్ థియేటర్ ఎదురుగా నూతన జెకె కంప్యూటర్స్,డెల్ ఎక్స్ క్లూసివ్ స్టోర్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మేయర్ భాను శ్రీ,డెల్ కంప్యూటర్స్ ఏఎస్ ఎం శ్రీనివాసరెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొని.. జెకె కంప్యూటర్స్,డెల్ ఎక్స్ క్లూసివ్ స్టోర్ అధినేత జయ కుమార్ రెడ్డి,బంధుమిత్రులతో కలిసి జెకె కంప్యూటర్స్,డెల్ ఎక్స్ క్లూసివ్ స్టోర్ ని అట్టహాసంగా ప్రారంభించారు.జెకె కంప్యూటర్స్, డెల్ ఎక్స్ క్లూసివ్ స్టోర్ ప్రారంభానికి విచ్చేసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని జెకె కంప్యూటర్స్,డెల్ ఎక్స్ క్లూసివ్ స్టోర్ అధినేత జయ కుమార్ రెడ్డి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జెకె కంప్యూటర్స్,డెల్ ఎక్స్ క్లూసివ్ స్టోర్ అధినేత జయకుమార్ రెడ్డి మాట్లాడుతూ జెకె కంప్యూటర్స్, డెల్ ఎక్స్ క్లూసివ్ స్టోర్ ప్రారంభానికి విచ్చేసిన ప్రముఖులకు,బంధుమిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.డెల్ ఎక్స్ క్లూసివ్ స్టోర్ లో డెల్ కంపెనీకి సంబంధించిన అన్ని లేటెస్ట్ మోడల్స్ కంప్యూటర్స్ అన్ని అందుబాటులో ఉన్నాయన్నారు.అంతేకాకుండా కంప్యూటర్ సర్వీస్ కూడా అందుబాటులో ఉందని.. కంప్యూటర్స్ కొనుగోలు చేసే వారందరూ డెల్ ఎక్స్ క్లూసివ్ స్టోర్ ని సందర్శించి.. ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెకె కంప్యూటర్స్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న బద్వేల్ టిడిపి తెదేపా ఇంచార్జీ రితీష్ కుమార్ రెడ్డి


**కాశినాయన ఫిబ్రవరి 23 (నవభూమి)**బద్వేల్ నియోజకవర్గం తెదేపా ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి ఆదివారం కలసపాడు మండలం చెన్నారెడ్డి పల్లె గ్రామంలో ముత్తుముల సూర్యనారాయణ రెడ్డి కుమారుడు జగన్మోహన్ రెడ్డి కలసపాడు సాయంకాలం విలేకరి కొండా వెంకటరెడ్డి కుమార్తె కొండ అశ్విని రెడ్డి వివాహ మహొత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో కలసపాడు తెదేపా నాయకుడు సాధనకారి రంతు పెండ్లి మరి టిడిపి నాయకులు వెంకటరామిరెడ్డి కాశి నాయన మండలం పిట్టుగుంట గ్రామనివాసి అన్నమాచార్య బిఈడి కాలేజ్ ప్రిన్సిపల్ బి జయరామిరెడ్డి ముత్తుముల వీరనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# క్రమశిక్షణకు మారుపేరు ఠాగూర్ ఉన్నత పాఠశాల

- ఠాగూర్‌లో ఘనంగా వార్షికోత్సవం వేడుకలు
- అలరించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు











**ఆత్మకూరు ఫిబ్రవరి 23 నవభూమి** విద్యార్థులకు క్రమశిక్షణ, ఉత్తమ ఫలితాలు సాధనే ధ్యేయంగా మూడు దశాబ్దాలుగా ఠాగూర్ ఉన్నత పాఠశాల యాజమాన్యం విశేష కృషి చేస్తుందని విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేస్తుందని పలువురు అభినందించారు.ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 30వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల స్థాపించి 30 సంవత్సరాన్ని పూర్తయిన సందర్భంగా యాజమాన్యం ఈ వేడుకలను అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల పాటలకు నిత్య ప్రదర్శన చేశారు. పాటలే కాకుండా పౌరాణిక పాత్రలైనా దుర్యోధనుడు అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయములు చేశారు .పాఠశాల జీవిత చరిత్రను బుర్రకథ రూపంలో విద్యార్థులు ప్రదర్శించారు. చిన్న పిల్లలు వివిధ రకాల రైమ్స్ పాటలతో నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , అపస్మ స్టేట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి , సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర్ రెడ్డి , ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, స్టేట్ ఈసీ మెంబర్ జి ప్రభాకర్ , నెల్లూరు డిస్టిక్ సెక్రటరీ ఎస్ రామ్మోహన్ రెడ్డి , ట్రెజరర్ కృష్ణారావు , కరస్పాండెంట్స్ అభిషేక్ రెడ్డి , ఎన్ రామ్మోహన్ రెడ్డి , ఆత్మకూర్ అపస్మా ప్రెసిడెంట్ కోటేశ్వర్ రెడ్డి , సెక్రటరీ మల్లికార్జున నాయుడు , ట్రెజరర్ వెంకటేశ్వర్ రెడ్డి , మేధా స్కూల్ కరస్పాండెంట్ వెంకటసుబ్బయ్య , సంఘం వికాస్ స్కూల్ కరస్పాండెంట్ హరినాథ్ రెడ్డి ,శ్రీ భారతి స్కూల్ కరస్పాండెంట్ ఎం రమేష్ , వికాస్ ప్రైమరీ స్కూల్ కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి , అనంతసాగరం వికాస్ స్కూల్ కరస్పాండెంట్ ఎస్.కె ఖాజావలి , పాఠశాల డైరెక్టర్ దొరస్వామి రెడ్డి ,కరస్పాండెంట్ రమణారెడ్డి , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మెట్ట ప్రాంతంలో ఉత్తమ విద్య అందిస్తున్న ఠాగూర్ యాజమాన్యం

- ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కితాబు
- 30 వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ

**ఆత్మకూరు నవభూమి ఫిబ్రవరి 23** మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గం లోని ఏఎస్పేట మండల కేంద్రంలో విద్యార్థులకు ఠాగూర్ యాజమాన్యం తక్కువ ఫీజులతో ఉత్తమ విద్య అందిస్తున్నారని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు.ఠాగూర్ స్కూల్ 30వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఆత్మకూరు నియోజకవర్గ పాఠశాలల అధిపతులకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు. మొమెంట్ అందజేశారు.ఠాగూర్ స్కూల్ ను..ఒక మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ రమణా రెడ్డి ని హెచ్ఎం దొరస్వామి రెడ్డి నీ చంద్రశేఖర్ రెడ్డి అభినందించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఠాగూర్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పాఠశాల ను.. ఆదర్శవంతమైన స్కూల్ గా తీర్చిదిద్దడం అభినందనీయమని తెలిపారు.ఠాగూర్ స్కూల్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ వారి భవితకు ఉపాధ్యాయులు బాటలు వేస్తున్నారని కొనియాడారు.విద్యార్థులు వారికి ఇష్టమైన రంగంలో.. రాణించే దిశగా తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలన్నారు.విద్యార్థులు బాగా చదువుకొని.. ఉన్నత స్థాయిలో స్థిరపడి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల యాజమాన్యం తో పాటు పలువురు ప్రవేటు పాఠశాలల యజమానులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# రాజన్న మిలిటరి హోటల్‌ని ప్రారంభించిన నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి





**నెల్లూరు,ఫిబ్రవరి 23,(నవభూమి)::**నెల్లూరు నగరంలోని వెంకటరమణ హోటల్ వెనుక పొగతోట ప్రాంతంలో నూతన రాజన్న మిలిటరీ హోటల్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,కువ్వారపు బాలాజీ పాల్గొని.. రాజన్న మిలటరీ హోటల్ అధినేత పిక్కిలి రాజా,మేకల రమేష్ బాబు, నాగిశెట్టి బాబురావు,నారాయణ,ఆనంద్,జగదీష్, బంధుమిత్రులతో కలిసి అట్ట హాసంగా రాజన్న మిలిటరీ హోటల్ ని ప్రారంభించారు. హోటల్ ప్రారంభానికి విచ్చేసిన నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి శాలువాలతో ఘనంగా సత్కరించి.. పుష్పగుచ్ఛం అందజేసి.. రాజన్న మిలటరీ హోటల్ అధినేత పిక్కిలి రాజా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగర ప్రజలు రుచులు నచ్చే విధంగా రాజన్న మిలిటరీ హోటల్ ఏర్పాటు చేసిన రాజన్న మిలిటరీ హోటల్ అధినేత పిక్కిలి రాజాని అభినందించారు.పొగతోట ప్రాంతానికి వచ్చే ప్రజలందరూ రాజన్న మిలిటరీ హోటల్ ని ఆదరించాలని కోరారు.రాజన్న మిలటరీ హోటల్ అధినేత పిక్కిలి రాజా మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని పొగతోట ప్రాంతంలో నూతన రాజన్న మిలటరీ హోటల్ ప్రారంభానికి విచ్చేసిన నుడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ హోటల్లో కస్టమర్లు రుచులు నచ్చే విధంగా అనుభవస్తులైన వంట మాస్టర్ల చే టిఫిన్స్,మీల్స్,బిరియానిలు,తందూరి పరోటాలు, చపాతీలు అన్ని అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలందరూ రాజన్న హోటల్ ని ఆదరించాలని కోరారు.

# వధూవరులు గోకుల్ రిశ్వంత్,దివిజలను ఆశీర్వదించిన సీఎం చంద్రబాబు నాయుడు


**నెల్లూరు,ఫిబ్రవరి 23,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని విపిఆర్ కళ్యాణ మండపంలో నెల్లూరు జిల్లా టీడీపీ నేత బీదా రవిచంద్రయాదవ్ కుమారుడి వివాహ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరైన వధూవరులు గోకుల్ రిశ్వంత్,దివిజను ఆశీర్వదించి.. శుభాకాంక్షలు తెలియజేశారు.



## మాకు మంచినీళ్లు ఇప్పించండి మహాప్రభో

# అంటు ఆదివాసీల ఆందోళన

- పది రోజుల్లో కోళాయిలు ఏర్పాటు చేసి ఇంటి ఇంటికి మంచి నీళ్లు ఇవ్వకపోతే
- కాలి బిందెలతో కలెక్టర్ ఆఫీసు వద్ద నిరసన







**మాడుగుల ఫిబ్రవరి 23 నవభూమి దేవరాపల్లి :** మాకు మంచినీళ్లు ఇప్పించండి మహాప్రభో అంటు నగరపాలెం ఆదివాసీలు గిరిజనులు అదికారులను వేడుకున్నారు. ఆదివారం గెడ్డలో దిగి బిందెలు పట్టుకొని చిన్న పిల్లలు సైతం ఆందోళన చేసారు.వీరికి మద్దతు గా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న మండల కార్యదర్శి బిటి దొర పాల్గొని మాట్లాడుతూ తరాలు మారినా తాతలు మారిన ఆదివాసీలు తలరాత మారడం లేదని అవేదన వ్యక్తం చేశారు.78 ఏళ్ల స్వాతంత్ర ఫలితాలు అదివాసీలకు అందడం లేదని అవేదన వ్యక్తం చేశారు.కనీసం మంచి నీళ్ళు సౌకర్యం కల్పించని పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.దేవరాపల్లి మండలం వాలాబు పంచాయతీలో 14 గిరిజన గ్రామాలు ఉండగా అందులో నగరంపాలెం గ్రామం ఒక్కటని తెలిపారు.ఈ గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని జలజీవన్ మిషన్ ద్వారా కోళాయిలు ఏర్పాటుకు ఆర్ డబ్ల్యూ ఎస్ అదికారులు నిదుల మంజూరు చేసి సగం వరకు పైప్ లైన్ వేయడం జరిగిందన్నారు.కానీ శని గ్రహణం లాగ పారెస్టు అదికారు దేవుడు వరమిచ్చిన పూజారి కరునించని సామితలాగ పైపులైన్ అనుమతి కోసం పారెస్టు అదికారులు కోర్రులు వేసి నిలుపుదల చేసారని తెలిపారు. గత అనేక సంవత్సరాలు క్రితం వెదురు రావణ కోసం పారెస్టు అదికారులె నగరంపాలెం మార్గనా రోడ్డు సౌకర్యం కల్పించు కోవడం జరిగిందన్నారు.ఈ మార్గం ద్వారా పైప్ లైన్ వేసి చిన్ని పాటి ట్యాంక్ నిర్మాణం చేసి కోళాయి సౌకర్యం కల్పించవలసి ఉందని తెలిపారు. దీనికి కావలసిన అనుమతులు కోరకుఆర్ డబ్ల్యూ ఎస్ అదికారులు పారెస్టు అదికారు లను అనుమతులు కోరడం జరిందని తెలిపారు.అయినప్పటికి పారెస్టు అదికారులు నిర్లక్ష్యం వలన గిరిజనులు మంచినీళ్లు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అగ్రహారం వ్యక్తం చేశారు. వేసవి కాలం సమీపించడంతో గెడ్డ నీరు కూడా దొరకదని తెలిపారు.ఈప్రాంతంలో హైడ్రోపవర్ ప్లాంట్ అనుమతి కోరకు ప్రతిపాదనలు పరిశీంచడానికి పారెస్టు డి ఎఫ్ ఒ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఆదివాసీలు గిరిజనులు ఈ విషయాన్ని తెలియజేసిన పారెస్టు అదికారులు పెడచెవిన పెట్టెసారని తెలిపారు.దట్టమైన అటవీ ప్రాంతం లో హైడ్రోపవర్ ప్లాంట్లులకు అనుమతి ఇవ్వాలని పారెస్టు అదికారులకు ఉన్న శ్రద్ధ గిరిజనులకు మంచినీటి సౌకర్యం కల్పించడంలో లేదన్నారు.జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని ప్రతి మనిషి కి కనీసం త్రాగడానికి మంచినీళ్లు సౌకర్యం కల్పించడం ప్రభుత్వ బాద్యతని తెలిపారు. దీన్ని అమలు చేయడం చేతగాని పాలకులు ఉన్న ఒకటే లేకున్నా ఒకటేనని తెలిపారు. 10 రోజుల్లో నగరం పాలెం ఆదివాసీ గిరిజనులకు కోళాయి ద్వారా ఇంటి ఇంటికి మంచి నీటి సౌకర్యం కల్పించక పోతే కాలి బిందెలతో అనకాపల్లి జిల్లా కలెక్టర్ వద్ద అందోళన చేపడతామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వంతల మహేష్ , సుకూరి రామక్రీష్ణ , తామర్ల బుచ్చమ్మ మామిడి రవికుమార్ వంతల దేముడు వంతల చిన్నారావు సుకూరి గంగమ్మ కిమిడి సన్యాసి రావుతో పాటు అధికసంఖ్యలో గిరిజనులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

# అలసత్వం లేకుండా జాగ్రత్తగా నిర్వహించండి

**బాపట్ల - నవభూమి:** 2025 మార్చి 1వ.తేదీ నుండి జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం నియమించబడిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్ లకు సంబంధించిన శిక్షణా సమావేశం స్థానిక బాపట్ల జూనియర్ కళాశాల నందు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్,పి.యర్రయ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష లు నిర్వహించడంలో ఎటువంటి అజాగ్రత్త, అలసత్వం చూపవద్దని, పై అధికారులు ఇచ్చిన సలహాలను, సూచనలను ఇంటర్మీడియట్ బోర్డు వారు ఇచ్చిన హ్యాండ్ బుక్ ప్రకారం నిర్వహించమని, కలెక్టర్ , ఇంటర్ బోర్డు కమీషనర్ నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు అని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఎల్.కోదండరామ్ మాట్లాడుతూ ప్రశ్న పత్రాలు, ఆన్సర్ బుక్స్ విషయం లో చాలా జాగ్రత్త గా ఉండాలి అని ప్రశ్న పత్రాలు పోలీస్ స్టేషన్ లో హ్యాండ్ బుక్ లో తెలియచేసిన విధంగా అమర్చు కొని పరీక్ష జరుగుతున్న రోజు ఉదయం 8:30 కి పై అధికారులు తెలియచేసిన సెట్ ను మాత్రం బయటకు తీసి పరీక్ష నిర్వహించమని తెలియచేసారు. జిల్లా పరీక్ష నిర్వహణ కమిటీ సభ్యులు అయిన శేషు కుమారి, స్నేహలత, సతీష్ బాబు, డిస్ట్రిక్ట్ బల్క్ కృష్ణ కుమారి పరీక్షల నిర్వహణ విధుల గురించి తెలియచేసారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి సీనియర్ నాయకులు



**కౌతాళం, ఫిబ్రవరి23(నవభూమి):** కర్ణాటకలోని తూర్విహల్ నందు మస్కీ ఎమ్మెల్యే రాగాలపర్వి బసన్న గౌడ్ కుమారుడు మత్తు రాయచూరు ఎమ్మెల్యే దద్దల బసన్నగౌడ్ కుమార్తెల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బంటకుంట గ్రామం నాయకులు నాగేంద్ర రెడ్డి ( గుండప్ప) మరియు కాకం మల్లయ్య %ళి% తిపలదొడ్డి సర్పంచ్%రి% బీజేపీ మండల అధ్యక్షులు జి.ఈరన్న అద్దాల శ్రీరామ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన వధూవరులు కలకాలం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# వ్యవసాయ కూలీ కోసిగి కిష్టప్ప మృతి

## రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



**కౌతాళం, ఫిబ్రవరి23(నవభూమి):** మండల పరిధిలోని మాదిరే-173 గ్రామంలో నివసిస్తున్న కోసిగి కిష్టప్ప అనే వ్యవసాయ కూలీ శనివారం మృతి చెందారు. ఈ సంవత్సరం పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక అప్పులు తెచ్చిన వాటికీ ఎదో వడ్డీ అయినా కట్టాలని ఉద్దేశం తో మరియు పొట్ట కూటి కోసం జీవనము కొనసాగడానికి రోజు కూలిగా వెళ్లే క్రిస్టప్ప ఒక పాత ఇల్లుని పడగొట్టడానికి వెళ్లి ప్రమాదవశత్తు కోసిగి కిష్టప్ప పై గోడ కూలడం తో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు పిల్లలు భార్య దేవమ్మ ఉన్నారు. వారు పెద్ద దిక్కుని కోల్పోయమని కన్నీటి పర్యంతరమయ్యారు. వీరికి తక్షణమే ప్రభుత్వం సహాయం అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి గ్రామ పెద్దలకు 20000 రూపాయల ఆర్థిక సహాయం చేస్తూ వీరికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. గ్రామ పెద్దలు రామయ్య, పాలక్షి, నల్లారెడ్డి, మెలిగిరి, వెంకటేష్, ఉప్పర మల్లేష్ తదితరులు ఉన్నారు.

# నేటి నుండి ఆధార్ స్పెషల్ క్యాంపులు



**కౌతాళం, ఫిబ్రవరి23( నవభూమి):** జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సోమవారం నుండి ఆయా గ్రామాల్లో ఆధార్ స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సుబ్బరాజు తెలిపారు.24 , 25, 27, 28వ తేదీల వరకు 4 రోజుల పాటు,కౌతాళం మండలంలోని కౌతాళం గ్రామ సచివాలయం నందు, ఎరిగేరి గ్రామ సచివాలయంలో ఆధార్ స్పెషల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా 0-6 సంవత్సరాల మధ్యలో ఉన్న చిన్న పిల్లలకు మరియు పెద్దలకు వివిధ రకములైన ఆధార్ సేవలు అందించడం జరుగుతుందన్నారు.కావున, మండలంలోని 0-6 సంవత్సరాల వయసులో గల చిన్న పిల్లల తల్లిదండ్రులు మరియు వివిధ గ్రామాల్లోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్తను పరామర్శించిన తెలుగుదేశం నాయకులు

## రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేసిన నాయకులు



**కౌతాళం, ఫిబ్రవరి23(నవభూమి):** కౌతాళంలోని ఎస్సీ కాలనీలో నివాసముంటున్న తెలుగుదేశం కార్యకర్త సంకబేరి వీరేష్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటపతి రాజు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. తగు ఆరోగ్య సూచనలను పాటించాలన్నారు.తెలుగుదేశం ప్రతి కార్యకర్త కుటుంబానికి ప్రభుత్వం మరియు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు డాక్టర్ సెల్ అధ్యక్షులు రాజనందు , కురువ సంఘం నాయకులు వీరేష్, సూర్య యూత్ నాయకులు అమ్ము వలి, నరసప్ప , ముకన్న , గిరి పాల్గొన్నారు.

# అంబేద్కర్ కోనసీమ జిల్లా మాల జేపీసీ అధ్యక్షులుగా తిరుపతిరావు



**ఉప్పలగుప్తం (నవభూమి)** అఖిల భారత మాలసంఘాల జేఏసీ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు గా రేవు తిరుపతి రావు అఖిల భారత మాల సంఘాల జేఏసీ కార్యనిర్వాహక సమావేశం చైర్మన్ ఉప్పులేటి దేవీ ప్రసాద్ ఆధ్వర్యంలో విజయవాడ లో జరిగింది..వర్గీకరణ విషయం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రను తీవ్రంగా కండిస్తున్నామని..దీనిపై మీ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని లేని పక్షంలో దేశ వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హేచ్చరించారు అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా నూతన కమిటీలు ఏర్పాటు చెయ్యడం జరిగింది అందులో భాగంగా విద్యార్థి, ప్రజా ఉద్యమా లలో చురుకుగా ఉండే ఉప్పలగుప్తం మండలం సూరసేన యానాం గ్రామానికి చెందిన రేవు తిరుపతి రావు ను అంబెడ్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు గా , జిల్లా కన్వినర్ గా ఈతకోట నాగేశ్వరావు ను ఉప్పులేటి దేవి ప్రసాద్ తీర్మానం చేసారు ..ఈ కార్యక్రమం లో దళిత నాయకులు రాష్ట్ర కన్వినర్ జంగా బాబురావు, ముత్తాబత్తుల శ్రీనివాసరావు, కొండేపూడి రవి,బుడితి రాజేష్, పరమట సింగ్, కుంచే రమేశ్,తులసి పాల్గొన్నారు

# ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలి

## జనసేనా పార్టీ బాపట్ల మండల అధ్యక్షులు దాసరి ఏసు బాబు

**బాపట్ల - నవభూమి:**ఉమ్మడి గుంటూరు కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలిపించాలని జనసేనా పార్టీ బాపట్ల మండల అధ్యక్షులు దాసరి ఏసు బాబు పేర్కొన్నారు. ఆదివారం మరుప్రోలువారిపాలెం లో పట్టబద్రులను కలసి ఈ నేల 27 తేదిన జరగున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రధమ ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం లో జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మరుప్రోలు వారి పాలెం టిడిపి ఇంచార్జ్ దాసరి వెంకటేశ్వరరావు, జన సైనికులు మేరుగ సుమంత్, కాగిత ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# డస్ట్ బిన్లు పంపిణీ చేసిన మండల కన్వీనర్ అబ్బూరి



**ఆత్మకూరు ఫిబ్రవరి 23 నవభూమి** ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలోని కనుమసముద్రంపేట మండలం గుంపర్లపాడు గ్రామంలో మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు చెత్తబుట్టలను పంపిణీ చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణరెడ్డి, యువ నాయకులు తాళ్లూరి గిరినాయుడు సూచనల మేరకుఏ ఎస్ పేట మండల టిడిపి అధ్యక్షు అబ్బూరి రమేష్ నాయుడు గుంపార్లపాడు నాయకులు దలువాయి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ నాగముంతల ప్రసాద్ ఆధ్వర్యంలో డబ్బాలు పంచడం జరిగినది .ఈ కార్యక్రమంలో గుంపర్లపాడు గ్రామ టిడిపి నాయకులు దలవాయి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి నాగముంతల ప్రసాద్ , టిడిపి నాయకులు వనిపెంట అబ్బిరెడ్డి , బోద్ర దొరబాబు రెడ్డి వైఏటి బాబు ,టిడిపి కార్యకర్తలు, బిజెపి నాయకులు సంక్రాంతి మోహన్, జనసేన కార్యకర్తలు చంద్రారెడ్డి ,భాను చంద్ర కూటమి సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముస్లింలకు అండగా కూటమి ప్రభుత్వం

## రాష్ట్ర అధ్యక్షులు షేక్ రఫీ

**ఒంగోలు, ఫిబ్రవరి 23 , (నవభూమి)** ఒంగోలు ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయం నందు ఆదివారం సంక్షేమ సంఘం గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ రఫీ పాల్గొని మాట్లాడారు. ముస్లింల సంక్షేమ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. , కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెన్షన్లను ఒకేసారి 3000 నుంచి 4000 రూపాయలకు పెంచి అవ్వ తాతలకు బాసటగా నిలిచిందని అన్నారు. అలాగే అన్ని గ్రామాలలో రోడ్లతో నిర్మాణం చేసి మెరుగులు దిద్దిందని రఫీ పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని ఆయన తెలియజేశారు. ముస్లిం ఆస్తుల సమస్యలపై సానుకూలంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో మాట్లాడి పరిష్కరించుకుందామని ఆయన చెప్పారు. ముస్లింల పక్షపాతిగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని రఫీ తెలియజేశారు. ముస్లింలు ఇమామ్ లకు గౌరవ వేతనం ఇవ్వడం హర్షించదగినదని ఆయన చెప్పారు. అలాగే ముస్లింల సంక్షేమానికి ప్రత్యేకంగా లోన్లు కేటాయించటం అభినందనీయమని రఫీ పేర్కొన్నారు. గత ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వమే ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి అందరూ సహకరించాలని రఫీ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీరస బాబు, జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, జిల్లా ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్, వహీద్, జావిద్, రెహమాన్ ఖాన్, రెహమాన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఆలపాటి గెలుపు ఖాయం పెద్దల సభకు పెద్దాయన

### పిట్టల వాని పాలెం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి



**బాపట్ల - నవభూమి :** స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగుపాలెంలో పిట్టల వాని పాలెం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి ఆలపాటి రాజా విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 27 న జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మన కూటమి అభ్యర్థి అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ వేసి ఉమ్మడి కూటమి అభ్యర్థిని ఘన విజయంతో గెలిపించు కుందామని తెలిపారు. టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గా ఉన్న సమయంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ సమైక్య ఆంధ్రాలో 220 ఇంజనీరింగ్ కాలేజీలను తెచ్చిన ఘనత ఆయనదేన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువత ఇంజనీరింగ్ చదవడానికి వేరే రాష్ట్రాలకు వెళ్ళవలసిన సందర్భంలో మన రాష్ట్రంలో డివిజన్ కు ఒక ఇంజనీరింగ్ కాలేజీని ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబు అన్నారు. మన స్థానిక శాసనసభ్యులు వేగేసన నరేంద్ర వర్మ పిలుపు మేరకు ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మన బాపట్ల నుంచి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. ఈ విజయంతో రాష్ట్రములో శాస్త్ర, సాంకేతిక, పరిశోధన రంగాలలో పెను మార్పులు చోటుచేసుకుని యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కడియాల ప్రసాద్,నరజాల శీను,మట్లపూడి నిఖిల్, పార్టీ అభిమానులు పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన జనసేన శాసన సభా పక్ష సమావేశం


**అమరావతి, - నవభూమి :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ శాసనసభా పక్ష సమావేశం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధ్యక్షతన ప్రారంభమైంది. ఆదివారం సాయంత్రం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ సమావేశం మొదలైంది. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన విధి విధానాలు, పార్టీ విధానాలను జనసేన ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వివరించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వాగతోపన్యాసం చేశారు. అనంతరం చట్టసభల్లో తన అనుభవాలను సీనియర్ ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, మండలి బుద్ద ప్రసాద్‌తోపాటు కందుల దుర్గేష్.. తోటి ఎమ్మెల్యేలతో పంచుకున్నారు.బడ్జెట్ సమావేశాలు జనవరి 24వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. తొలి రోజు.. గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. అనంతరం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపనున్నారు. ఇక 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఫిబ్రవరి 28వ తేదీన సభలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పట్టనున్నారు. అసలు అయితే ఈ బడ్జెట్‌ను మార్చి 4వ తేదీన ప్రవేశపెట్టాలని ప్రభుత్వం తొలుత భావించింది కానీ.. అనివార్య కారణాల వల్ల ఈ బడ్జెట్‌ను నాలుగు రోజుల ముందుకు జరిపింది.మరోవైపు.. ఫిబ్రవరి 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేలకు శిక్షణా తరగతులు నిర్వహించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడితోపాటు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు భావించారు. అందుకోసం లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాతోపాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడులను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. అయితే అనివార్య కారణాల వల్ల ఈ కార్యక్రమం సైతం వాయిదా పడింది.



ప్రశాంతంగా

# గ్రూప్-2 పరీక్షలు

**విశాఖ - నవభూమి :** ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షల కోసం అధికారులు ఇప్పటికే పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 175 కేంద్రాల్లో పరీక్షలను ఏపీపీఎస్సీ నిర్వహించనుంది. 905 పోస్టులకు గానూ 92,250 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ప్రిలిమ్స్ పరీక్షల్లో ఒక్కో పోస్టుకు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయగా.. ఇవాళ జరిగే తుది పరీక్ష ఆధారంగా ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తారు.కాగా, ఆదివారం ఉదయం 10 గంటలకు అన్నీ కేంద్రాల్లో పరీక్షలు ప్రారంభం అవుతాయి. మ్యొదటి పేపర్ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకూ, రెండో పేపర్ పరీక్షలు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు నిర్వహించనున్నారు. మరోవైపు విశాఖ జిల్లాలోనూ 11,029 మంది అభ్యర్థులు గ్రూప్-2 పరీక్షల్లో తమ భవితవ్యం తేల్చుకోనున్నారు. దీనికి సంబంధించి జిల్లా యంత్రాంగం 16 కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేశారు.విశాఖలో అభ్యర్థులు మరోసారి ఆందోళనకు దిగే అవకాశం ఉన్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు పోలీసులు. అభ్యర్థులను మినహా కేంద్రాల వద్దకు ఎవ్వరినీ అనుతించరని సమాచారం. మరోవైపు




కలెక్టరేట్‌లోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. పరీక్షలు రాసే అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే 0891 2590100, 0891 2590102 నంబర్లకు కాల్ చేయాలని జిల్లా అధికారులు సూచిస్తున్నారు.గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని, రోస్టర్ విధానంలో మార్పులు చేయాలంటూ అభ్యర్థులు గత మూడ్రోజులపాటు డిమాండ్ చేశారు. పరీక్షలు నిలిపివేసేందుకు నిరాకరిస్తూ సింగిల్ జడ్జి ధర్మాసనం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సైతం అభ్యర్థులు వ్యతిరేకించారు. ఈ మేరకు హైదరాబాద్, విశాఖ, విజయవాడ వంటి ప్రాంతాల్లో వారంతా రోడ్లెక్కారు. పరీక్షలు వాయిదా వేయాలని, జీవో 77 ప్రకారం నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ సైతం ఏపీపీఎస్సీకి లేఖ రాసింది. అయినప్పటికీ పరీక్షలు నిర్వహించేందుకే ఏపీపీఎస్సీ సిద్ధమైంది. కాగా, దీనిపై అభ్యర్థులు మరోసారి హైకోర్టు మెట్లెక్కారు.

### ముదపాక ల్యాండ్

# పూలింగ్‌పై విచారణ

**విశాఖపట్నం, - నవభూమి :** పెందుర్తి మండలం ముదపాకలో చేపట్టిన ల్యాండ్ పూలింగ్‌పై తలెత్తిన వివాదంలో నిజానిజాలు నిగ్గుతేల్చాలని జిల్లా అధికార యంత్రాంగం నిర్ణయించింది. ఈ వ్యవహారంపై వాస్తవాలు తెలుసుకునేందుకు డిప్యూటీ కలెక్టర్ హోదా కలిగిన ముగ్గురు అధికారులతో విచారణ కమిటీని నియమించింది. జాతీయ రహదారుల భూసేకరణ విభాగం డిప్యూటీ కలెక్టర్ సీతారామారావు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ మాధవి, భీమిలి ఆర్డీవో సంగీత్‌మాధుర్ కమిటీ సభ్యులుగా ఉంటారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాం (2015-16)లో అప్పటి అధికారులు ముదపాకలో ల్యాండ్ పూలింగ్‌కు నిర్ణయించారు. అయితే టీడీపీ, బీజేపీ ఎమ్మెల్యేల మధ్య వివాదం నెలకొనడంతో అధికారులు వెనక్కి తగ్గారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత వీఎంఆర్‌డీఏ నేతృత్వంలో ముదపాకలో సుమారు 800 ఎకరాలను సమీకరించాలని నిర్ణయించారు. భూములు ఇచ్చిన రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇస్తామన్నారు. డీపట్టా భూములకు ఎకరాకు 900 గజాలు, రైతులు ఆక్రమించుకుని సాగు చేస్తు రికార్డుల్లో నమోదైతే 450 గజాలు, రికార్డుల్లో లేకపోయినా రైతుల ఆధీనంలో ఉంటే 250 గజాల ప్లాట్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. డీపట్టా భూముల వరకూ ఎలాంటి ఇబ్బంది తలెత్తలేదు. రైతుల ఆక్రమణలో ఉన్న భూముల విషయంలో నాడు వైసీపీ నాయకులు చెప్పినట్టు పెందుర్తి రెవెన్యూ అధికారులు చేశారన్న ఆరోపణలు వచ్చాయి. ఉన్నత స్థాయిలో వచ్చిన ఒత్తిళ్లతో సాగులో లేని వైసీపీ సానుభూతిపరుల పేర్లు లబ్ధిదారుల జాబితాలో చేర్చారు. ఇంకా సాగులో ఉన్న ఆక్రమణదారులకు సంబంధించి విస్తీర్ణం తక్కువ చూపించారు. దీనిపై ఫిర్యాదులు వచ్చినా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. దీనికితోడు ఆ భూములను ముందుగానే రైతుల నుంచి కొందరు రియల్టర్లు కొనుగోలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు ల్యాండ్ పూలింగ్‌కు తమ భూములు ఇచ్చేది లేదని కొందరు దళితులు కోర్టును ఆశ్రయించారు. కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే భూమిని జగనన్న కాలనీలకు కేటాయించారు. కోర్టులో కేసు నడుస్తున్న భూమిని కూడా ఇళ్ల స్థలాలకు కేటాయించడంతో మరో వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ముదపాక భూముల వ్యవహారంపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించింది. విజిలెన్స్ అధికారులు మూడు నెలల క్రితమే విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక పంపారు. తాజాగా జిల్లా యంత్రాంగం ముగ్గురు డిప్యూటీ కలెక్టర్లతో కమిటీని నియమించి విచారణకు ఆదేశించింది. ముదపాకలో గడచిన ఎనిమిదేళ్ల నుంచి జరిగిన వ్యవహారాలపై ఈ కమిటీ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టనున్నది.

